# బరువుకు మించి బడి సంచి!

తల్లి ఒడిలో ఉంటూ అమ్మ చెప్పే కబుర్లు వింటూ పెరగాల్సిన చిన్నారులు.. పాఠశాలలకు వెళ్లి చదువుకుంటూ సరదాగా గడపాల్సిన బాల్యం.. నేడు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో బందీ అవుతోంది. కేజీ విద్యకు 5 కేజీల బరువును మోస్తూ తెల్లారిన వెంటనే పాఠశాలలకు చిన్నారులు పరుగులు పెడుతున్నారు.

- విద్యాసంస్థల ఆదాయం కోసం వర్క్ బుక్‌లు
- బట్టీ చదువుకు శ్రీకారం చుట్టిన విద్యాసంస్థలు
- కేజీ విద్యకు 5 కేజీల పుస్తకాలు..



**తాడేపల్లి రూరల్:** ఉదయం 8 గంటలు అయ్యిందంటే చాలు.. విద్యార్థులు బడి సంచులు భుజాన వేసుకుని భారంగా నడుస్తున్నారు. మెడ వంగిపోయేలా బ్యాగ్ వేసుకుని బడికి వెళుతున్నారు చిన్నారులు. పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే బ్యాగ్ మోత తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. శక్తికి మించి బరువుండే పుస్తకాల సంచిని మెడలో వేసుకుని వెళ్లడానికి పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. పిల్లల శరీర బరువులో బ్యాగ్ బరువు 10 శాతం మించవద్దనే విషయమై విద్యావేత్తలు అనేకసార్లు సూచించారు. దీనిపై ప్రభుత్వాలు నియమించిన విద్యా కమిటీలు ఆ మేరకు ప్రతిపాదనలు చేశారు. కానీ.. నిర్దిష్ట ప్రయత్నాలు మాత్రం జరగడం లేదని విద్యానిపుణులు, పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ప్రైవేటు పాఠశాలల్లో ఇలా..**

మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 40కు పైగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 15 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. బరువులు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని యూనిసెఫ్‌తో పాటు వివిధ సంస్థల సర్వేలు చెబుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లోనే పుస్తకాల బరువు అధికంగా ఉంటుంది.

**నిబంధనలకు భిన్నంగా బరువులు..**

నిబంధనల ప్రకారం సాధారణంగా 8 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల బరువు 25 నుంచి 35 కేజీలు ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు 10 నుంచి 15 కేజీల బరువున్న పుస్తకాల బ్యాగులను మోసుకుంటూ వెళుతున్నారు. నిబంధనల ప్రకారం 1వ తరగతి చిన్నారులు 750 గ్రాములు.. 2వ తరగతి పిల్లలు 2 కేజీలు.. 3, 4 తరగతుల చిన్నారులు 3 కేజీలు.. 5వ తరగతికి 4 కేజీలు.. 6వ తరగతికి 6 కేజీలు.. 7 వ తరగతికి 8 కేజీలు.. 8వ తరగతికి 10 కేజీలు.. 9, 10 తరగతుల విద్యార్థులకు 12 కేజీలు మాత్రమే బరువు మోయాల్సి ఉంది. కానీ ఈ నిబంధనలకు భిన్నంగా రెట్టింపు బరువు కన్నా ఎక్కువ మోస్తున్నారు. దీంతో పిల్లలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

అధిక బరువు గల స్కూల్ బ్యాగ్‌లను మోస్తున్న విద్యార్థులు చిన్న వయస్సులోనే నడుము, మోకాళ్ల నొప్పులు, ఇతరత్రా ఆర్థో సమస్యలతో బాధపడుతున్నట్లు తల్లిదండ్రులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్ బ్యాగ్‌ల బరువును తగ్గించాలని భావించిన ప్రభుత్వం గతంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలకు పలు మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ వీటిని అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది.

**విద్యాహక్కు చట్టానికి తూట్లు..**

విద్యాహక్కు చట్టాన్ని పక్కన పెట్టి నియోజకవర్గంలోని పలు ప్రైవేటు విద్యా సంస్థలు నిబంధనలను విస్మరించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల జేబులు కొల్లగొడుతున్నాయి. పుస్తకాలను వారి వద్దే కొనుగోలు చేయాలని చెప్పి భారీగా ధరలు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. బయట కొనుగోలు చేసేవి ఇక్కడ చెల్లుబాటు కావని తల్లిదండ్రులను పలు పాఠశాలల యాజమాన్యాలు హెచ్చరిస్తున్నారు.

**అవసరం లేకున్నా వర్కు పుస్తకాలు..**

ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు అవసరం లేకున్నా వారి ఆదాయం కోసం వర్కు బుక్కులను విద్యార్థులకు అంటగడుతున్నారు. దీంతో ఆటపాటలతో గడపాల్సిన బాల్యం నాలుగు గోడల మధ్య పుస్తకాల బంధీఖానా అవుతోంది. దీనిపై ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిల్లల తల్లిదండ్రులు, ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

## క్లుప్తంగా

### ఎస్‌ఐగా బాధ్యతల స్వీకరణ



**తాడేపల్లి రూరల్:** తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో అదనంగా బుధవారం మరో కొత్త ఎస్‌ఐను కేటాయించారు. పల్నాడు గుంటూరు జిల్లాలో విధులు నిర్వహించిన స్వామి శ్రీనివాస్‌ను తాడేపల్లికి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సీఐ వీరేంద్రకు పుష్పగుచ్ఛం అందించి విధుల్లోకి చేరారు. తాడేపల్లిలో సీఐ వీరేంద్రతో పాటు ఎస్‌ఐలుగా ప్రతాప్‌కుమార్, ఖాజావలి విధులు నిర్వహిస్తుండగా స్వామి శ్రీనివాస్ మూడో ఎస్‌ఐ అయ్యారు.

### కాపు సమస్యల కోసం ఉద్యమిస్తాం



**తాడేపల్లి రూరల్:** కాపులకు బీసీ రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తామని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఏసీ సమావేశంలో ఇటీవల పలు తీర్మానాలను ఆమోదించారని.. ఈ తీర్మానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌కు పంపించినట్లు పేర్కొన్నారు. కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్ ఆధ్వర్యంలో వినతి పత్రాలను టీడీపీ, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాల్లో అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్, దాసరి దుర్గా మల్లేశ్వరరావు, చవ్వాకుల కోటేష్‌బాబు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

### లింగాకర్షక బుట్టలతో పురుగు నివారణ



**ఫిరంగిపురం:** మండలంలోని పొనుగుపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత వెంకటలక్ష్మీ మాట్లాడుతూ.. ఎరువులు అధికంగా వాడకూడదని చెప్పారు. దీని ద్వారా నేల స్వభావం మారుతుందన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు తప్పనిసరిగా రైతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏవో వాసంతి మాట్లాడుతూ.. రైతులు సీజన్లో పంట నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదుతో ప్రభుత్వ పథకాలకు ఆమోదం పొందుతారని చెప్పారు. కార్యక్రమంలో విస్తరణాధికారి షేక్.సుభాని, సహాయకులు శివారెడ్డి, గణేష్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి సాయి, ఐసీఆర్పీ పెద్దారావు, రైతులు పాల్గొన్నారు.

### కార్మిక చట్టాల రద్దు దుర్మార్గం

**కొల్లిపర:** బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ప్రభుత్వాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లుగా మార్చటం దుర్మార్గం అని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్ భావనారాయణ అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కొల్లిపర సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద నుండి రెవిన్యూ కార్యాలయం వరకు బుధవారం సమ్మె, ర్యాలీ నిర్వహించారు. సమావేశానికి ఎం.జైప్రద అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు అధికారి కొల్లి శివనాగిరెడ్డి, నిర్మల జ్యోతి, జి.సుందర్‌రావు, మల్లోల రమేష్ , దేవకుమారి , శేషారత్నం, గీతాబాయి , షేక్ అజారుద్దీన్, ఆషా కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతగా విధులు నిర్వహించాలి

**కొల్లిపర:** విద్యుత్ అధికారులు, సిబ్బంది సమన్వయంగా బాధ్యతగా విధులు నిర్వహించాలని విద్యుత్ ఈఈ చిరంజీవి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ అధికారులు, సిబ్బంది కలసి వినియోగదారులు విద్యుత్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. మండలంలో డీపీఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరుమామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 60 బృందాలుగా ఏర్పడి 4వేల 447 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేయగా 145 సర్వీసులకు అదనపు లోడ్ వినియోగం పై రూ.5లక్షల 60వేల 300 రూపాయిలను, విద్యుత్ చౌర్యం కింద రూ 70వేలు అపరాధ రుసుం విధించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలల్లో విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ కె,రాజశేఖర్, విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్, సబ్‌ఇంజనీర్ జి.సత్యన్నారాయణ , డివిజన్ స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గుంతలు పూడ్చేందుకు చర్యలు

**తెనాలిఅర్బన్:** కంపోస్ట్ యార్డు ఆవరణలోని గుంతలను వెంటనే పూడ్చాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు ఆదేశించారు. బుర్రిపాలెం రోడ్డులోని కంపోస్ట్ యార్డును బుధవారం ఆయన పరిశీలించి చెత్త తరలింపు ప్రక్రియపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల శస్త్ర చికిత్సాలయంలో శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్నారు. ఆవరణ పల్లంలో ఉండటం వల్ల నీరు నిలస్తుందని చెప్పారు. ఆయన వెంట ఆరోగ్యాధికారి డాక్టర్ ముప్పా యేసుబాబు, పలువురు ఎఈలు, సిబ్బంది ఉన్నారు.

### తప్పిపోయి.. క్షేమంగా ఇంటికి చేరిన బాలుడు



**తెనాలిరూరల్:** ఇంటి నుంచి తప్పిపోయిన బాలుడిని తెనాలి త్రీటౌన్ పోలీసులు తల్లిదండ్రులకు అపపగించారు. సుమారు రెండేళ్ల వయసు ఉన్న బాలుడు బుధవారం సుల్తానాబాద్ మెయిన్ రోడ్డు సమీపంలో వైన్ షాపు ఎదురుగా తిరుగుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు అప్పగించారు. బాలుడికి మాటలు రావడం లేదని సుమారు రెండు సంవత్సరాల వయసు ఉంటుందని సీఐ రమేష్ బాబు తెలిపారు. కొద్దిసేపటికి తల్లిదండ్రులు వెతుక్కుంటూ రాగా బాలుడిని పోలీసులకు అప్పగించారని స్థానికులు చెప్పడంతో వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తల్లిదండ్రులు సుల్తానాబాద్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తుంటారని, బాలుడు ఆడుకుంటూ రోడ్డు మీదకు వచ్చాడని తెలుసుకున్న పోలీసులు వారికి అప్పగించారు.

# లేబర్ కోడ్‌లపై గళమెత్తిన కార్మికులు

- సార్వత్రిక సమ్మెలో కార్మికుల భారీ ర్యాలీ
- కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్
- ఎర్ర జెండాలతో నిరసనగా కదిలిన కార్మికులు



తుళ్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ప్రజాసంఘల నాయకులు

**తాడికొండ:** సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని స్కీమ్ వర్కర్లు, కార్మికులు వివిధ రంగాల్లోని వర్కర్లు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యరాజులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రాజధాని కార్మికుల జీతాల పెంపు, పెన్షన్లు ఇస్తామని చెప్పిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కాబోతు ఈశ్వరరావు, ముప్పాళ్ల శంకరరావు, కేవీపీఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జొన్నకూటి నవీన్ ప్రకాష్, సీఐటీయూ నాయకులు పేరం బాబురావు, వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.

**తాడేపల్లి రూరల్:** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కొనసాగిస్తూనే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ గుంటూరు జిల్లా నాయకులు వై.నేతాజీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కుంచనపల్లిలో నటరాజ కళామందిరం వద్ద ప్రాతూరు జాతీయ రహదారి వరకు సార్వత్రిక సమ్మె నిర్వహించారు. నేతాజీ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల కోసం కార్మికుల పొట్ట కొట్టేందుకు ఇప్పటికే అనేక చట్టాలను రద్దు చేసిందని విమర్శించారు. ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ.. రైతులు, కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ, ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, దోకిపర్తి రాజేంద్రబాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలస్వామి, కంచర్లజేమ్స్, కేవీపీఎస్ తాడేపల్లి మండల నాయకులు నాగపోగు విజయరాజు, సీఐటీయూ తాడేపల్లి మండల నాయకులు కంచర్ల సాంబశివరావు, ఏపీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మేకల డేవిడ్, బొక్కా మరియదాసు, ఆశా వర్కర్లు శ్యామల, భారతి, అంగన్‌వాడీలు మరియమ్మ, దయామని, పారిశుద్ధ్య కార్మికులు కృష్ణ తులసి, ఝాన్సీ, జోజిబాబు పాల్గొన్నారు.

**తాడేపల్లి పట్టణ పరిధిలో..**

కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైందని మాజీ ఎంపీ మధు అన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తాడేపల్లిలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సమ్మెకు సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు నరసింహారావు, వైఎస్సార్ టీయూ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, నాయకులు పిన్నమనేని విజయ, కంచర్ల కాశయ్య, గిరిజ, మేరీ, బూరుగ వెంకటేశ్వర్లు, కమల, నాగలక్ష్మి, అరుణ, కూరపాటి స్టీవెన్, సూరి, రమాదేవి, కె.ఆదినారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

**ప్రగతి శీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో..**

ప్రగతి శీల కార్మిక సమాఖ్య మంగళగిరి ఏరియా ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ సంయుక్త ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేట ఆటో యూనియన్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, యూనియన్ అధ్యక్షులు యస్‌కే శ్రీను, యూనియన్ కోశాధికారి జి.శ్రీను, జాయింట్ ప్రెసిడెంట్ జాన్ సైదా, కోటేశ్వరరావు, నజీర్, చిన్న గురవయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

**దుగ్గిరాల:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక, కర్షక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాల గ్యాస్ కంపెనీ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ ప్రదర్శించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘాల నాయకులు ఎం.నాగమల్లేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వరరావు, ఎ.పాములు, వి.శేషగిరి, బి.నరసింహారావు, వెంకటేశ్వర్లు, బి.చిరంజీవి, పి.శ్రీరాములు, సుజాత పాల్గొన్నారు.

**నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి..**

**తాడేపల్లి రూరల్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన సార్వత్రిక సమ్మెను ఉండవల్లి సెంటర్‌లో రైతు సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు, రజక వృత్తిదారుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జె.జగదీశ్వర్ రెడ్డి, సీఐటీయూ రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, నారాయణ, టి.బాబు, సభ్యులు సుందరరావు, రామారావు, మేరీ, గురవయ్య, ఆదిలక్ష్మి, పార్వతి, శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బక్కిరెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఆర్‌వీ రాఘవయ్య, ఈమని రామారావు పాల్గొన్నారు.

**మంగళగిరిలో..**

**మంగళగిరి** పట్టణంలో పలు ప్రాంతాల్లో బుధవారం సార్వత్రిక సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సీఐటీయూ అనుబంధ సంఘాల యూనియన్లు, ఏఐటీయూసీ, ఏఐఎఫ్‌టీయూ న్యూ, వైఎస్సార్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, సీనియర్ నాయకులు వీవీ జవహర్ లాల్, జేవీ రాఘవులు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు వై.కమలాకర్, టి.శ్రీరాములు, వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీను, రవి, సీతారామయ్య, పెద్ది వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పార్వతి, హేమలత కుమారి, స్వర్ణలత, భారతి, శ్రావణి, బి.స్వామినాథ, ఏఐటీయూసీ నాయకులు ప్రభాకర్, చిన్ని తిరుపతయ్య, బ్రహ్మేశ్వరరావు, వైఎస్సార్‌టీయూసీ నాయకులు శ్రీనివాసరాజు, అమరేశ్వరరావు పాల్గొన్నారు.

**ఫిరంగిపురం:** కార్మిక చట్టాలను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, రజని, చందు రామారావు, అబ్రహం, సతీష్, సామ్యూల్, శ్రవణ్‌కుమార్, అశోక్, మల్లేశ్వరి, భూలక్ష్మీ, సుజాత, నందిని, సామ్రాజ్యంలు పాల్గొన్నారు.

**తాడికొండ:** కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సమ్మెను నిర్వహించారు. తాడికొండ చింత చెట్టు సెంటర్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, సీఐటీయూ మండల కార్యదర్శి ఎట్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు, రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, అంజిరెడ్డి, ఇమ్మడి రామారావు, స్నేహ ఆటో యూనియన్ నాయకుడు జగన్, అంగన్‌వాడీ వర్కర్స్ మండల కార్యదర్శి రాజకుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి, పంచాయతీ వర్కర్స్ నాయకులు వీరయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు,కార్మికులు



ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, నాయకులు



ఉండవల్లిలో సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న నాయకులు



మంగళగిరిలో సమ్మె నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

### 'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు



రైతులతో మాట్లాడుతున్న విజయబాబు

**తాడేపల్లి రూరల్:** తాడేపల్లి రూరల్ పరిధిలోని ఇప్పటం గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు తోటకూర శ్రీనివాసరావు రైతులకు బీజామృతం తయారీతో పాటు వరి విత్తన శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. మండల వ్యవసాయ అధికారి పి.శిరీషా మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ అభ్యర్థనల స్వీకరణ గడువు ఈనెల 13వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డు కోసం సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది, వీఆర్‌వోలను సంప్రదించాలని సూచించారు. పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ డాక్టర్ సురేష్ అన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమేష్ బాబు, వీఏఏ గోవిందమ్మ, రైతులు పాల్గొన్నారు.

**దుగ్గిరాల:** బీజామృతం తయారీతో పాటు వరి విత్తనాలు శుద్ధి చేసే విధానాలను రైతులకు ఏవో ఆర్.విజయబాబు సూచించారు. పెదకొండూరు, గొడవర్రు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలలో రైతులకు అవగాహన కల్పించారు. విజయబాబు మాట్లాడుతూ.. విత్తన శుద్ధి ద్వారా పంట తొలి దశలో ఆశించే చీడపీడలు నుంచి పంటను కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రజ్ఞాన్ బాబు, వీఏఏ పవన్ కుమార్, జ్యోతి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.